18తేదీనే వినాయక చవితి ఆచరించాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 18వ తేదీనే వినాయక చవితి పండుగను ఆచరించాలని పంచాంగ విశ్లేషకులు రామ్‌కుమార్‌శర్మ తెలిపారు. ఈ నెల 18న సోమవారమా లేక మంగళవారమా పండుగ అనే సందేహాన్ని ఆయన నివృత్తిచేశారు. ఆయన మాట్లాడుతూ సర్వజనులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగలల్లో వినాయక చవితి ఒకటన్నారు. ఎలాంటి ఆటంకాలు, విఘ్నాలు కలుగకుండా చూడాలని అందరూ ఆ విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తారన్నారు. వినాయకుడిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజించేరోజు స్వామి వారికి గణాధిపత్యం, అగ్రపూజన అధికారం వచ్చిన విశిష్ట పరమ పర్వదినమే వినాయక పర్వదినం అన్నారు. బాద్రపత శుద్ద చవితిరోజున ఈ పండుగను ఆచరించాల్సి ఉందన్నారు. ఈ ఏడాది వినాయక చవితి గురించి పలువురు పలు విధాలుగా సోమవారమా లేక మంగళవార మా అనే సంసయాన్ని తీరుస్తూ పంచాంగ విశ్లేకులు వివరించారు. ముఖ్య గ్రంధాలయాన, ధర్మసింధు, నిర్ణయసింధు, స్కాంద పురాణ, బ్రహ్మ పురాణ, నారద పురాణ ఆధారాల రీత్యా తదియతో కూడిన చవితి మధ్యాహ్న ప్రాప్తి ఉన్నదో అద ఓజు ఆచరించడం విశేషమన్నారు. కావున ఈ నెల 18వ తేదీన వినాయక చవితి పర్వదినం జరుపుకోవాలని రామ్‌కుమార్‌శర్మ తెలిపారు.

ఉచిత ఫిజియోథెరపీ సెంటర్

విశాలాంధ్ర - కమలాపురం : నగర సమీపంలోనికే కొత్త పల్లి వద్ద ఉన్న ఆర్.సి.యం చర్చి క్యాంపస్‌లో భారతి సిమెంట్ పరిశ్రమ వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత ఫిజియోథెరపీ సెంటర్ భారతి సిమెంట్ పరిశ్రమ సీఈఓ అనూప్ కుమార్ సక్సేన, సీనియర్ మేనేజర్ పేర్ల భార్గవ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి రమేష్, హెచ్ఆర్ గోపాల్ రెడ్డి లు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫిజియోథెరపీ సెంటర్ ఫిజియోథెరపీ బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అంతకుముందే ఆ పరిశ్రమ సిఈఓ ఫిజియోథెరపీ సంబంధిత పరికరాలను పరిరక్షించారు అక్కడ ఉన్న ఫిజియోథెరపీ సిబ్బందిని వాటి యొక్క ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రైతులు ఈ క్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలని వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలం దొండ్లవాగు గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించి క్షేత్రస్థాయిలో ఈ క్రాప్ నమోదు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2013కు సంబంధించి పంట నమోదు కార్యక్రమాన్ని త్వరలో పూర్తి చేయాలని, సాగులో ఉన్న ప్రతి పంట ఈ క్రాప్ నమోదు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. మండల డివిజన్, జిల్లా రాష్ట్ర అధికారుల ఆద్వర్యంలో పంట ప్రక్రియ తనిఖీ చేస్తామన్నారు. కాబట్టి ఎక్కడా ఎటువంటి అవతవకలకు ఆస్కారం లేకుండా ఈ క్రాప్ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. అలాగే రైతులు కూడా వారు సాగు చేసిన వంటల వివరాలను ఆర్‌బికె సిబ్బందికి తెలియజేసి పంటలను నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఆ క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగానే పంటల బీమా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ వంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు.సర్పంచు రామ్మోహన్‌రెడ్డి, వీఆర్వో రవి, వైసీపీ నాయకుడు విద్యానందరెడ్డి, ఆర్‌బికె సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీనివాస్‌నగరులో నివాసం ఉంటున్న షేక్ మహబూబ్ అ నే దివ్యాంగుడు కా లు విరిగి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. అతని కి ఆంధ్రప్రదేశ్ మదర్‌థెరిస్సా దివ్యాం గుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో దాతలు శ్రీకాంత్‌రెడ్డి, ఉమా మహేశ్వరి దంపతులు ఆసుపత్రిలో అతనిని పరామర్శించి రూ. 8వేలు ఆర్థికసహాయం అందచేశారు. ఆర్థిక సహా యం చేసిన దంపతులను షాకీర్‌హుస్సేను అభినందించారు. ప్రతి ఒక్కరు దివ్యాంగులకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా కన్వీనర్‌గా మాదాసు మురళీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక దొరసానిపల్లెలోని గురూజీ హైస్కూల్ ఆవరణంలో రాష్ట్ర బీసీ సంక్షేమసంఘం ఆదేశాల మేరకు కడప జిల్లా బీసీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్‌గా మాదాసు మురళీని ఎన్నుకొని, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస ఆచారి, కార్యదర్శిగా వరికూటి సుబ్బరాయుడు, సంయుక్త కార్యదర్శిగా మోతుకూరు వెంకటసుబ్బయ్య, పాల సుబ్బ రాయుడు, వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన మాదాసు మురళీ మాట్లాడుతూ జిల్లాలోని బీసీలందరికి కలుపుకొని బీసీ హక్కులు సాదించుకోవడం కోసం ఎటువంటి పోరాటాలకైన వెనుకాడబోమన్నారు. ఈ సమావేశంలో పాణ్యం సుబ్బరాయుడు, వెంకటేష్, రాజా, ప్రతాప్, కిషోర్ పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరా కోసం చర్యలు

విశాలాంధ్ర - పోరుమామిళ్ల : పోరుమామిళ్ల రంగ సముద్రం పంచాయతీలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ ఎఇ వెంకట మహేష్ పేర్కొన్నారు. నేడు రంగసముద్రం పంచాయతీలోని ఫైర్ స్టేషన్ దగ్గర ఉన్న విద్యుత్ నియంత్రణ యంత్రం ని పరిశీలించారు. పాత విద్యుత్ తీగల మార్పిడి ఫీజులు మార్పిడి చుట్టూ పిచ్చి చెట్లు తొలగించడం చర్యలు చేపట్టారు. అలాగే పాత లైన్లు తొలగించి కొత్త లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు పోరుమామిళ్ల పట్టణంలో కూడా ట్రాన్స్ ఫారాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వాటి చుట్టూ మంచి కంచెను ఏర్పాటు చేస్తామని జంతువులు అక్కడికి వెళ్లి షాక్కు గురై మరణించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బంది పడకుండా విద్యుత్ సరఫరా మెరుగుపరచడం కోసం చర్యలు చేపట్టామ న్నారు. విద్యుత్ లైన్ లో వైర్లు గాని తెగి వడినప్పుడు విద్యుత్ అధికారుల కు తెలియజేయాలన్నారు ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు కూడా విద్యుత్ బిల్లులో సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లైన్ మేన్ శంకర్రెడ్డి, పాల్గొన్నారు.

విక్రయాలకు సిద్దంగా వినాయక విగ్రహాలు

విశాలాంధ్ర-పులివెందుల: వినాయక చవితికి విక్రయాలు సిద్దంగా ఉంచారు. నాలుగు రోజుల్లో వినాయక చవితి పండుగ జరుపుకోవాల్సి ఉంది. ఈ నెల 18న వినాయక చవితి జరుపుకోవచ్చనే విషయాన్ని పంచాంగ విశ్లేషకులు రామ్‌కుమార్‌శర్మ వెల్లడించారు. దీంతో సోమ లేదా మంగళ వారమా అన్న సందేహం తొలగిపోయిందని భక్తులు భావిస్తున్నారు. ఈ వినాయక ప్రతిమ లను పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లెకు వెళ్లే దారిలో నాగులకట్ట సమీపంలో విక్రయాలు సాగించేందుకు వ్యాపారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే కొంత మంది వినాయక ప్రతిమలను బుకింగ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. మరికొంత మంది పండుగకు రెండు రోజుల ముందు విగ్రహాలను తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఏడాదిలో హిందువులు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలల్లో వినాయక చవితి పండుగ ఒకటి. ఈ పండుగకు ఇతర ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు వారివారి స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఉంది. మూడు రోజుల పాటు జరుపుకునే వినాయక చవితి వేడుకలల్లో చిన్నారుల మొదలుకుని పెద్దల వరకు పాల్గొంటారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనం రోజున పట్టణాలతో పాటు పల్లెటూళ్లు కోలాహలంగా ఉంటాయి. రంగులు చల్లుకోవడం, డప్పు వాయిద్యాలు, నృత్యాల వంటి కార్యక్రమాలు వినోదాన్ని అందిస్తాయి. ఇక నిత్యావసరాల ధరల తరహాలో విగ్రహాల ధరలు కూడా పెరిగాయి. ధరలు ఎలా ఉన్నా కలిసికట్టుగా అందరూ చందాలు వేసుకుని ఈ వేడుకలు నిర్వహించేందుకు ఉత్సాహం చూపిస్తారు. ఈ వేడుకల్లో ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్‌యంత్రాంగం కూడా కరసరత్తు ప్రారంభించింది. ఈ దఫా కూడా రసాయనిక కెమిల్స్‌తో తయారు చేసిన విగ్రహాలనే వినియోగంచే అవకాశం ఉన్నట్లు గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులు వెల్లడించారు. వీలైనంత వరకు మట్టి విగ్రహాలను వినియోగించేందుకు కృషి చేస్తామని వారు వెల్లడించారు.

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మండలంలోని మండలాధికారులందరూ గ్రామాల్లో వెళ్లి ప్రజాప్రతి నిధులైన సర్పంచ్, ఎంపీటీలతో గ్రామ సభ ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకొని చిన్న వాటిని అక్కడే పరిష్కరించి పెద్దవైతే తన దృష్టికి తీసుకురావాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి హాజరై సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో అధికారులు కేవలం పేపర్ మీద వ్రాసుకొని చదువుతున్నారని, ఎక్కడా సమస్య పరిష్కార మార్గం కనబడటం లేదన్నారు. కేవలం నామ్‌కే వాస్తుగా సమావేశాలకు వెళ్తున్నారని ఆయన అధికారులపై మండిపడ్డారు. కేవలం మీరు ప్రజలను చులకగా చూస్తున్నారు, కొద్దిపాటి సమయంలో సరిపెట్టుకోవచ్చననే ఆలోచనలో ఉన్నారని, పాతవి కానీ, కొత్తవి కాని ప్రపోజల్స్ లేకుండా వస్తున్నారని ఆయన ఎంపీడీఓ రెడ్డెయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది అధికారులు డుమ్మా కొట్టడంతో ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి వారందరికీ షోకాజ్ నోటీసులు, మెమోలు జారీ చేయాలన్నారు. తదుపరి సమావేశానికి అధికారులందరూ ముందుగానే ఒక వారం ముందు కింది స్థాయి ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో ఏ సమస్యలున్నాయో ఆ సమస్యలను ఎజెండాలో చేర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం జనార్థన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ రెడ్డెయ్య, తహశీల్దార్ మాధవి లత, పెన్నపేరూరు సర్పంచ్ ప్రతినిధి పూల ఓబుల్ రెడ్డి, నర్వకాటుపల్లె సర్పంచ్ ప్రతినిధి యంఎస్ వెంకట రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మినారాయణ, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణ రెడ్డి, అధికారులు, పంచాయితీ సెక్రటరీలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైరింగ్ షార్టేజ్‌తో డోజర్ దగ్దం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మద్దిరెడ్డిపల్లె గ్రామాని కి చెందిన భోగిరెడ్డి బాలిరెడ్డి జాన్‌డీర్ డోజర్‌ను గత రెండు సంవత్సరాల క్రితం పోరుమామిళ్లలో డోజర్ కొనుగోలు చేశారు. రైతు పనిచేసుకుంటూ ఫైనాన్స్ కట్టుకుంటున్న బాలిరెడ్డి సొంత పొలంలో పనిచేసుకుంటుండగా ఆయిల్ సర్వీసింగ్ కొరకు పోరుమామిళ్ల నుండి మెకానిక్‌లను తెప్పించి సర్వీసింగ్ పనులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి బాలిరెడ్డి ప్రమాదం నుండి బయటపడి స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి అక్కడికి వెళ్లి మంటల్ని ఆర్పే ప్రయత్నం చేయడంతో అప్పటికే డోజరు కాలిపోయింది. బాలిరెడ్డిని 108 ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చిన్నారులకు ప్రత్యేక పొదుపు డిపాజిట్లు ఖాతాలు

విశాలాంధ్ర - కమలాపురం : చిన్నారులకు ప్రత్యేక పొదుపు డిపాజిట్లు ఖాతాలు మీ పిల్లలు బంగారు భవిష్యత్తుకు మా సహకార కమలాపురం బ్యాంక్ నందున కిడ్స్ పొదుపు ఖాతాలను అందుబాటులో ఉన్నాయని డిసిసి బ్యాంక్ మేనేజర్ సుధీర్ రెడ్డి ఓ ప్రకటనలోతెలియజేస్తూ ఆకర్షణీయమైన పథకాలు కిడ్స్ పొదుపు యస్‌బి ఖాతాలు ఈ పథకం కేవలం 12 సంవత్సరాల లోపు చిన్నారులకు మాత్రమేఅని తెలిపారు. మీ చిన్నారుల పేరుతో పొదుపు ఖాతా పొదుపు యొక్క ఆవశ్యకత కిడ్డీ బ్యాంకు డబ్బా ఉచితంగా అని తెలిపారు ప్రతి నెల వారి పొదుపు మొత్తాన్ని కిడ్స్ పొదుపు ఖాతాలోనందున డిపాజిట్ చేయడం జరుగుతుందని తెలిపారు పిల్లల పొదుపు మొత్తంపై ఆకర్షణీయమైన వడ్డీ ఇవ్వబడును తెలిపారు. కిడ్స్ రిక్కరింగ్ ఆర్‌డి డిపాజిట్ ఖాతాలు మినిమం డిపాజిట్ నెలకు రూ. 100 అధిక డిపాజిట్ నెలకు రూ 1000 కాలపరిమితి 120 నెలలు డిపాజిట్ పై వడ్డీ రేట్లు సంవత్సరానికి 7% తోపాటు నామిని సౌకర్యం కలదని తెలిపారు డిపాజిట్ ఇన్సూరెన్స్ గ్యారెంటీ కలదు. కిడ్స్ డిపాజిట్ ఎఫ్‌డిఆర్ ఖాతాలు మినిమం డిపాజిట్ రూ 10 వేల అధిక డిపాజిట్ రూ.లక్ష కాల పరిమితి 120 నెలలు డిపాజిట్ పై వడ్డీ రేటు 7% సంవత్సరానికి నామినేషన్ సౌకర్యం కలదని డిపాజిట్లకు ఇన్సూరెన్స్ గ్యారెంటీ కలదు అని తెలిపారు. ఈ పథకం కేవలం 12 సంవత్సరాల లోపు చిన్నారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు చిన్నారుల కొరకు ప్రత్యేకంగా ఉద్దేశించి డిపాజిట్ల ఖాతాల ద్వారా మీ పిల్లలకు పొదుపును ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు మీ పిల్లలు ఉన్నత విద్య మరియు వివాహ వంటి కీలకమైన బాధితులను నెరవేరాలంటే తల్లిదండ్రులుగా ఇప్పటినుండే ప్రమాళిక బద్దం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. డిసిసి బ్యాంక్ నియమ నిబంధనలు తప్పనిసరి వర్తిస్తాయని పై విషయాలను పిల్లల తల్లిదండ్రులు గమనించగలరని మరింత సమాచారం కొరకు బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధి లోని గ్రామాల వారీగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని పంచాయతీ సర్పంచులకు, నాయకులకు ఎంపీపీ వీరనా రాయన రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రజాప్రతినిదుల ద్వారా అదికారులతో కలిసి ఆదేశాలు ఇచ్చారని, అందులో బాగంగానే ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమపదకాలు, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేవిదంగా అందరు కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందరు కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏడి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దన పాడు, చిలమకూరు గ్రామాల పరిధిలో రైతులు సాగుచేసిన వేరుశనగ, పత్తి పంటలను మంగళవారం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడి) ఏవి నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వేరుశనగ పంటను లద్దె పురుగుతో పాటు ఆకుముడత తెగులు సోకిన నేపథ్యంలో నోవాల్యూరాన్ అనే మందును ఒక లీటరు నీటికి ఒక మిల్లీ లీటరు కలిపి పిచికారి చేసుకోవాలని, అలాగే వేరుశనగ పూతదశలో వుంటే ఎకరాకిని 200 కిలోల జిప్సంను వినియోగించాలని సూచించారు. ఫలితంగా వేరుశనగ గింజ నాణ్యత పెరగడంతో పాటు నూనె శాతం పెరుగుతుందన్నారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఉన్నట్లయితే జిప్రూనిల్ 2 మి.లీటర్లతో పాటు 19-19-19ని 10 గ్రాములు సీడర్ నీటిలో కలిపి పిచ్చికారి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక వేళ పత్తిపంట పూత దశలో వున్నట్లయితే డయాఫెన్ మారియాన్ అనే మందును 1.25 గ్రాములు మరియు 13-0-45ని 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కాగా నరసింహ్మారెడ్డి 2023 ఖరీఫ్‌కు సంబంధించిన పంట నమోదు వివరాలను తనిఖీ చేశారు. పంట సాగు చేసిన ప్రతీ రైతు ఈ క్రాఫ్ బుకింగ్ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యాన పంటలకు ఈ నెల 15వ తేదీ వరకు, వ్యవసాయ పంటలకు ఈ నెల 30 వరకు ఈ-పంట నమోదుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సతీష్, శిల్ప, మాధవి, వినోద్ పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో జీవించాలి : డిఎస్పీ షరీఫ్

విశాలాంధ్ర - కడప : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలో గతంలో వివిధ ఎర్ర చందనం కేసుల్లో ప్రమేయం ఉన్న వారికి కడప డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ ఎం.డి షరీఫ్ మంగళవారం సాయంత్రం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ హెచ్చరించారు.

15నుండి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు

విశాలాంధ్ర - కడప రూరల్ : మంగళవారం కడప నగరంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభల కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు మాట్లాడుతూ ఈనెల 15,16,17 న నెల్లూరు నగరంలో రాష్ట్ర నిర్మాణ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలపైన చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థి సంక్షేమం ప్రభుత్వం అని చెబుతూనే విద్యార్థులను చీకటి రోజుల్లోకి నెట్టు వేసే ప్రయత్నం చేస్తున్నదని అందులో భాగంగా ప్రాథమిక విద్యకు ఉరి తాల్లు విధించే విధంగా 84 85 117 జీవోలను తీసుకొని వచ్చారన్నారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తావని అన్నారు. ఇంటర్ విద్యా వ్యవస్థ మొత్తం నారాయణ శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలకు తాకట్టు పెట్టి జేబుదొంగ ప్రభుత్వంగా చలామనవతు ప్రభుత్వ జూనియర్ కళాశాలల నిధులు కేటాయించకుండా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించకుండా మోసం చేస్తున్నారని అదేవిధంగా డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు జీవో నెంబర్ 77ను తీసుకొని వచ్చి ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా నయవంచనకు గురి చేస్తున్నారని నగదు బదిలీ పథకం పెట్టి విద్యార్థులను ఇంకెంతకాలం మోసం చేయలేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వంతు పాడుతూ నూతన విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలపరంగా విద్యార్థుల విజ్ఞానాన్ని అందించకుండా విద్యార్థుల సృజనాత్మకతను అబూదకల్పనలతో కట్టివేస్తున్నారని అన్నారు, మెడికల్ విద్యను వ్యాపారీకరణ చేశారని 50% సీట్లు అమ్మివేస్తే ప్రభుత్వ బాధ్యత ఎక్కడ ఉందో విద్యాశాఖ ఆరోగ్య శాఖ మంత్రులు సమాధానం చెప్పాలని అన్నారు ఆ విధంగా విచ్ఛిన్నమవుతున్న విద్యావ్యవస్థను కాపాడుకోవడానికి సుదీర్ఘ పోరాట కార్యాచరణను రాష్ట్ర మహాసభలు వేదికగా నిర్ణయించి పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కే శివశంకర్, అరుణ్, నగర నాయకులు చంద్ర, అకిరానందన్, నికిల్, లోకఅభిరామ్, ఇతరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన మందులతో ప్రజా ఆరోగ్యానికి హానికరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆరోగ్య సంరక్షణలో ఔషధాలు చాలా ప్రధాన పాత్రను కలిగి ఉంటాయి .ఔషధ నియంత్రణ చట్టాల ఆధారంగా ఔషధానికి ఒక కాల పరిమితి నిర్దేశించడం జరుగుతుంది. ఆ పాల పరిమితి మించి వాటిని ఉపయోగించడం వలన తీవ్ర ఆరోగ్య సమస్యలు కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా కలిగే అవకాశాలు అధికంగా ఉంటాయి.అందుకే కాలం చెల్లిన ఔషధాలను వాటి వ్యర్థాలను ఒక శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాలి అని చట్టంలో స్పష్టంగా పొందపరిచి ఉంది. కానీ జమ్మలమడుగులో కొన్ని ఆసుపత్రులు, మందుల దుకాణాల వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం వలన ప్రజా ఆరోగ్యం తీవ్ర ప్రమాద స్థాయిలోకి నెట్టివేయబడుతుంది. జమ్మలమడుగులోని ప్రధాన రహదారి, ఎంపీడీవో ఆఫీస్ ప్రక్కనకాలం చెల్లిన ఔషధాలను మున్సిపాలిటీ వారు ఏర్పాటుచేసిన చెత్త బుట్ట పక్కన బహిరంగంగా పారబోయడం .సమీపంలో స్లేట్ పబ్లిక్ స్కూల్ పాఠశాలకు దగ్గరగా ఉండటం వలన అభం శుభం తెలియని అమాయక చిన్న పిల్లలు వాటి నుండి తీవ్ర పర్యావసనాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. వీటి వలన వాటిపైన అవగాహన లేనివారు లేదా జంతువులు వాటిని తిన్నట్లయితే వాటి ప్రాణానికి ప్రమాదమే కాకుండా వాటి నుండి వచ్చే పాలు మరియు వాటి మాంసాన్ని ప్రజలు స్వీకరించడం వలన వారి ఆరోగ్యం కూడా తీవ్ర ప్రమాదంలో పడుతుంది. కాకుండా వీటి వల్ల తీవ్రమైన నీటి కాలుష్యం, వాయు కాలుష్యం, నేల కాలుష్యం జరుగుతుంది. ఎంతో బాధ్యతతో వ్యవహరించవలసిన వైద్య రంగానికి చెందినవారు మందుల దుకాణాల వారు ఈ విధంగా ప్రజల, జంతువుల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే వీటిని పర్యవేక్షించాల్సిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం. ఇప్పటికైనా ఇటువంటి అత్యంత ప్రమాదమైన అంశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గరండాల రివర్ పనులు పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పులివెందుల: పట్టణ పరిధిలోని గరండాల రివర్ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ విజయరామరాజు ఆదేశించారు. పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పురోగతిపై ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఆయా శాఖ అధికారులతో కలెక్టర్ విజయరామ రాజు, ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి , జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గరండాల రివర్ లో అసంపూర్తిగా వదిలేసిన అలాగే ఉలిమెల్ల లేక్ సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశిం చారు.. షాపింగ్ కాంప్లెక్స్ సిటీ సెంట్రం, జగనన్న హౌసింగ్ లేఅవుట్ పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు . మోడల్ టౌన్ లో భాగంగా చేపట్టే అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో ముందుకు తీసుకుని పోయి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డిఎఫ్ఓ సందీప్ , కడప కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ , ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ సక్రమమైనదే :ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీ తికి పాల్పడ్డారని, అందుకే నేడు జైలుశిక్ష అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల కార్యాలయంలోని చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నాయకులు అధికార పార్టీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అన్నారు. అవినీతి చేశాడని రుజువు అయింది కాబట్టే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజె క్టు ద్వారా రూ. 371కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వల్లనే శిక్ష అనుభవిస్తున్నాడన్నారు. గంటా సుబ్బారావుకు ఆ శాఖలో నాలుగు పదవులు అప్పగిం చారని తెలిపారు. ఎఫ్ఐ ఆర్‌లో చంద్రబాబు పేరు పొందుపర చడం గవర్నర్‌కు తెలపాలనే రూల్ ఏమి లేదని, స్పీకర్ అనుమతి ఉంటే చాలన్నారు.

ప్రజల శ్రేయస్సును కోరే నాయకుడు సీఎం జగన్

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోరే మా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్‌సిపి యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ సంక్షేమం అభివృద్ధి సమానంగా అందిస్తున్న మా ముఖ్యమంత్రి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలను తనకు అనుకూలంగా మలుచుకుంటూ పబ్బం కడిపేవారు చివరకు న్యాయమే గెలిచిందని చంద్రబాబు అరెస్ట్ తర్వాత ప్రజలకు తెలిసిందన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ఇస్తున్నాడని కొనియాడారు. చంద్రబాబు నిప్పులాంటి వాడినట్టు చెప్పుకునే ఇంత తప్పు ఎలా చేశారని ప్రశ్నించారు. ఇది ప్రజాధనం దుర్వినియోగం కాదని ప్రశ్నించారు. యువగలం పేరుతో ప్రజలకు తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని ప్రజలు వారు చెప్పే మాటలు నమ్మరన్నారు. అదేవిధంగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజానాయకుడుగా పేరు తెచ్చుకున్నారన్నారు. తన నియోజక వర్గంలో ఏ చిన్న కార్యం జరిగిన వారి కుటుంబంలో ఒకరిగా కలిసి పోతున్న మా నాయకుడు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఇలాగే కొనసాగుతూ ప్రజల మన్నులను పొందాలని కోరారు.

జోన్-పరిధిలో ఎంఎల్‌హెచ్‌పిలకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర - కడప : కడప ప్రాంతీయ వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో ఎం ఎల్ హెచ్‌పిలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగిందని రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మంగళవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలిపారు. వారు మాట్లాడుతూ 4 ఎం ఎల్ హెచ్‌పిలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలోని స్టాఫ్ నర్స్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు అతావుల్లా, బత్తినయ్య, వనీసా, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరికి అందాలని టిడిపి సీనియర్ నాయకులు అమీర్ బాబు అన్నారు మంగళవారం కడప నగరంలోని సాయి పేట లోని యాకూబ్ సాహెబ్.. దర్గాలో ఉరుసు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఈ ఉరుసు ఉత్సవాల్లో వచ్చిన భక్తుల ప్రతి ఒక్కరి కి కోరిన కోరికలు వారి ప్రార్థనలు ఫలించేలా ఆ భగవంతుడు ప్రతి ఒక్కరికి కోరిన కోరికలు ప్రసాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసర అలీ మరియు ముస్లిం మైనార్టీ మత పెద్దలు ముస్లిం సోదరులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగినది.

సిఐగా చిరంజీవి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పోరుమామిళ్ల : పోరు మామిళ్ళ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గతంలో పనిచేసిన సురేష్ రెడ్డి వీఆర్కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలులో సిఐగా విధులు నిర్వహి స్తున్న చిరంజీవి ఇక్కడికి వచ్చారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతలపై దృష్టి సారిస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఎవరూ పాల్పడరాదని పేర్కొన్నారు. ప్రజలు తమకు సహకరించాలని చెప్పారు. అనంత రం ఆయనకు పలువురు పోలీసులు అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

ఇఎస్ఐ అక్రమాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : గత టిడిపి ప్రభుత్వం హయంలో స్కిల్ స్కాం కంటే కార్మిక శాఖలో పెద్ద అవినీతి జరిగిందని వైసిపి నేత కిషోర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజయ్ కుమార్, చిట్టి బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయంలో కార్మిక శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఇఎస్ఐ అసుపత్రులలో మందుల కొనుగోళ్లలో పెద్ద అవినీతి చొటుచేసుకుందిని తెలిపారు. మందుల ధరలను నాలుగు రెట్లు పెంచుకుని అవినీతికి పాల్పడ్డారని, కమీషన్ల కోసం నాణ్యతలేని పరికరాలను కోనుగొలు చేసి దోపిడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. అంతేకాక బినామీ ఏజెన్సీలను సృష్టించి మందులు కొనుగొలు చెయ్యకపోయినా చేసినట్లు బిల్లులు చేసుకున్నారు. ఈ అక్రమాల వెనక అప్పటి రాష్ట్ర కార్మిక మంత్రులైన అచ్చన్నా యుడు, పితాని సత్యనారాయణలే మూలకారణమన్నారు. హైదరాబాద్‌లోని నారా లోకేష్‌కు సంబంధించిన వారి ఏజెన్సీల పేరుతోను అక్రమాలు జరిగాయి. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి అక్రమాలకు పాల్పడ్డారు. ఇప్పుడు పూర్తి స్తాయిలో విచారణ చేపట్టి కార్మికుల సొమ్ము రికవరి చెయ్యాలని కోరారు. ఈ అక్రమాలపై సిఎం వైఎస్ జగన్, మంత్రి జయరాం, కేంద్ర కార్మిక మంత్రికి ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర - కడప : వైయస్సార్ జిల్లా ఎస్పీగా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం క్యాంపు కార్యా లయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అం జాద్ బాషా ఆయ నను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎస్.బి. అంజాద్ బాషాతో పాటు యువ నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, ఉమైర్ పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం సుంకేసుల గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించిన భాగవత సప్తాహం మంగళవారం విజయవంతంగా ముగిసింది. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భాగవతులు భగవద్గీత గురించి ప్రవచనాలు వివరించారు. మనిసి జీవన విధానం, జీవిత లక్ష్యం తదితర అంశాలను భాగవతులు విపులంగా విశదీకరించారు. భాగవత పఠనం వంటి ప్రాయోజిత కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని వారు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో పాటు యోగ, ధ్యానం వంటి కార్యక్రమాలు అలవరచుకోవడం వల్ల మనిషిలోని మానసిక రుగ్మతలు తొలగి ప్రశాంత చేకూఉస్తుందని భాగవతులు వెల్లడించారు.

కమలాపురం ఎంపీడీవోగా జ్యోతి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మండల అభివృద్ధి కార్యాల యంలో మంగళవారం నూతనంగా జ్యోతి మండల అభివృద్ధి అధికారినిగా బాధితులు చేపట్టారు నంద్యాల జిల్లాలో ఎంపీడీవో గా పని చేస్తూ బదిలీపై కమలాపురం ఎంపీడీవో గా జ్యోతి బాధ్య తలు స్వీకరించగా ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో శేషాచలం మరొక మండలానికి బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నూతనం గా బాధితులు చేపట్టిన ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు గండి భారతి మండలఉపఅధ్యక్షుడు ఎస్ చెన్న కేశవరెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన జ్యోతి అధికారిని కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారుల పరిచయం కార్యక్రమం నిర్వహించారు.

ఓటరు జాబితో చేర్పులు, మార్పులపై సమావేశం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో మంగళవారం ఓటర్ల జాబితాలో చేరు పులు మార్పులు సంబం ధిత అధికారులు రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు నిర్వ హించారు. ఎన్నికల పోలింగ్ బూతుల వారీగా ఓటర్ల నమోదు ప్రక్రియలో నియోజకవర్గం లో మార్పు చేర్పులు గురించి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్, పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఓటర్లకు సంబంధిత చిరునామా పేర్లు మార్పిడి తదితర అంశాలను పరిశీలించి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సరస్వతి, పలు మండలాలకు సంబంధిత తహసీల్దార్ లు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : సలాబాద్ రచపల్లి గ్రామం నందు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మొహమ్మద్ అనే యువకుడు మరణించాడు. విషయం తెలుసుకున్న రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు జనార్దన్, గురు మోహన్ రాజు, సర్పంచ్ ప్రతినిధి భాషా, నారాయణ, భాస్కర్, ఉమా మహేశ్వర్ రెడ్డి, పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కు బడిగా మండల సమావేశం

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం మండల సర్వసభ్య సమావేశం మంగళవారం స్ధానిక వెలుగు కార్యాలయంలోని సభా భవనం నందు మండల పరిషత్ అధ్యక్షురాలు సి.లక్ష్మిదేవి అధ్యక్షతన సమావేవం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశం లో మండల స్ధాయి అధికా రులు పాల్గొనాల్సి ఉన్నప్పటికి చాలా మంది అధికారులు దిగువ స్ధాయి సిబ్బందిని పంపి సమావేవం మొక్కుబడిగా కొనసాగిం చారు. సమావేశంలో పాల్గొని ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేసే సర్పంచులు, ఎంపీటీసీలు కూడ చాలా మంది పాల్గొనలేదు. గత సమావేశంలో చర్చించిన పనులు, వాటి సమస్యలు నేటికి పరిష్కారం కాలేదని సమావేశం నిర్వహించడం వల్ల పెద్ద ఉపయోగం లేదని నిబంధనల ప్రకారం నిర్వహించాలి కాబట్టి జరపడం తప్ప ప్రజలకు ఒరిగేది లేదని పలువురు పేర్కొం టున్నారు. ప్రతి సమావేశంలో అవే ప్రశ్నలు, అవే సమాధానాలు అని పలువురు అబిప్రాయపడుతున్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ భారతి, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, రామమునిరెడ్డి, విజయబాస్కర్ రెడ్డి, సర్పంచులు రాఘవేంద్రరెడ్డి, మునిరెడ్డి, సుదర్శన రెడ్డి, లక్ష్మినారాయనరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

మరోసారి జగన్‌ని సీఎంను చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట లో పలు నూతన ప్రభు త్వ భవనాలను ప్రారం భోత్సవం చేసిన రాజంపే ట శాసనసభ్యులు శ్రీ మేడా వెంకట మల్లి కార్జున్ రెడ్డి, జిల్లా పరిష త్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఒంటిమిట్ట మండలం సాల బాదు గ్రామంలో గ్రామ సచివాలయ,విలేజ్ క్లినిక్ మరియు ఆర్బికే భవనాలను ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనను రాష్ట్ర ప్రజలు ఆస్వాదిస్తూ మరోసారి వైఎస్ జగన్మో హన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఆనాడు మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య పరిపాలన నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఏర్పాటయిం దన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు మరోసారి జరగాలంటే మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల ఎంపిపి గడ్డం జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ జంగంరెడ్డి సుబ్బారెడ్డి, సాలాబాద్ సర్పంచ్ ప్రతినిధి అబ్బులు, రామిరెడ్డి, మల్లేశ్వర రెడ్డి, సాలాబాదు బుజ్జి, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, నర్వకాటుపల్లె సర్పంచ్ వెంకట రెడ్డి, చెర్లోపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యం విడనాడాలి : సీపీఐ

విశాలాంధ్ర - మైదుకూరు : భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వ ర్యంలో స్థానిక మున్సి పాలిటీ కార్యాలయం దగ్గర మంగళవారం ధర్నా నిర్వహించారు. సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటీయూసీ ఏరి యా కార్యదర్శి ఏ.వి. శివరామ్ లు మాట్లాడుతూ పేదల కాలనీల పట్ల మున్సిపా లిటీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని వీణ విజయరామరాజు కాలనీ, చెంచు కాలనీ, వెంకటసుబ్బ య్య కాలనీ లాంటి పేదల నివసిస్తున్న కాలనీలలో మౌలిక వసతులైన సి.సి. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని వారు అన్నారు. పై కాలనీలు ఏర్పాటు అయిన తరువాత కొత్తగా ఏర్పడ్డ ధనవంతుల కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉత్సాహము చూపించిన మున్సిపల్ అధికారులకు పేదల కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేయకపోవడం పేదల కాలనీల పట్ల సవతి తల్లి ప్రేమ కనిపిస్తున్నది. కావున వెంటనే పై కాలనీలకు మౌలిక వసతులు కల్పించని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడిస్తామని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్రకి వినతి పత్రం అందజేశారు. చైర్మన్ మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు పి.భాస్కర్, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు బి.వి. శ్రీనివాసులు, ఎస్.షావలి, పీరయ్య,సుబ్బమ్మ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు లక్ష్మయ్య, నిజాం, సుబ్బరాయుడు, రాజు, భరత్, రాజేష్, ఆకుల భాష, సుబ్బమ్మ, పద్మావతి, మరియమ్మ, లక్ష్మమ్మ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జ్వరం వస్తే వెంటనే ఆశా కార్యకర్తలను సంప్రదించాలి

విశాలాంధ్ర - కమలాపురం : వర్షకాలం ప్రారంభం అయినందువల్ల ముందస్తు ఆరోగ్యం భాగం గా మలేరియా, డెంగీ జ్వరాలను త్వరగా గుర్తిం చేందుకు ప్రభుత్వ ఆధ్వ ర్యంలో ఆర్‌డిటి కిట్టులను కమలాపురం వైద్య అధికారి నంద కుమార్ ఆర్‌డిటి కిట్లను మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగలక్ష్మి రెడ్డి అందజేశా రన్నారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ మలేరియా అధికారి మాట్లాడుతూ ఆర్‌డిటి కిట్లు గ్రామాలలోని ప్రతి ఒక్క ఆశా కారకర్త వద్ద అందుబాటులో ఉన్నాయని, గ్రామంలోని ప్రజలకు జ్వరం వస్తే వెంటనే ఆశా ని సంప్రదించాలని ఆయన సూచించారు. మలేరియా లేక డెంగీ జ్వరం అని తెలిస్తే వెంటనే సమీపంలోని వైద్యుల వద్దకు వెళ్లాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే జ్వరాలు విష జ్వరాలవుతాయని గ్రామంలోని ప్రజలు ఈ సంవత్సరం డిసెంబర్ వరకు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కృషి చేసిన వారికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయిన సమయంలో పార్టీని వీడకుండా పార్టీ కోసం నిరంతరం శ్రమించి పార్టీ జెండా మోసిన వారికి అధిష్టానం పెద్దపీట వేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ డిమాండ్ చేశారు. మంగళవారం డిసిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్ట క్లిష్టపరిస్థితులలో ఉన్నప్పుడు పార్టీ ఎదుగుదలకు కృషి చేసి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులను పక్కన పెట్టి పార్టీలో పదవులు లేకపోయి నా ఎలాంటి కార్యక్రమాలలో పాల్గొనకపోయినా కొంత మం దికి పట్టం కట్టాలని చూస్తున్నారని, అధిష్టానం వీటినన్నింటినీ గమనిస్తుం దన్నా రు. వచ్చే ఎన్నికల్లో నిజంగా ఎవరైతే పార్టీకి ఎనలేని కృషి చేశారో వారికి అధిష్టా నం తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బాబు పాల్గొన్నారు.

కడప మెడికల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - కడప : ఈనెల 8, 9 ,10 తేదీల లో నెల్లూరులో జరిగిన రాష్ట్ర చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం రాష్ట్ర మహాసభలు ాాశీఖ్రా ఎశీఅ జరిగింది. దీనిలో ఈ ఎన్ టి స్నాతకోత్సవ విద్యార్థులకు చెవికి సంబంధించిన శస్త్ర చికిత్సాభ్యాస ములో జరిగిన పోటీలో ప్రభుత్వ వైద్య కలశాలకు చెందిన డాక్టర్ పల్లా శ్రీవింధ్య ప్రథమ స్థానంలో నిలిచారు. దీనికి డాక్టర్ సుధాకర్ రావు బంగారు పథకం మరియు ప్రతిభా పత్రాన్ని అందుకున్నారు. ఈ విద్యార్థిని ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ భాస్కర్ సహాచార్యులు డాక్టర్ సుధాబలిరెడ్డి,డాక్టర్ కిశోర్,సహాయ ఆచార్యులు డాక్టర్ ఫరూక్,డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు.

అర్హులదరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పులివెందుల: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకా లు లభిస్తాయని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాల, మిస్టమ్మ బంగ్లా, బయమ్మతోట సచివాల యాల పరిధిలో మంగళవారం ఎంపీ అవినాష్‌రెడ్డి సూచన మేరకు నిర్వహించిన గడప గడపకు పభుత్వం కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయ డమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డు, సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందజేయడమే సీఎం జగన్ ఉద్దేశమన్నారు., అన్ని వర్గాల ప్రజలకు సమాన స్థాయిలో సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైన ప్రభుత్వం వైసీపీనే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, నూర్‌బాషా ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు సలీమా, ఖాదర్‌బాషా, కోడి రమణ, పార్నపల్లె కిశోర్, మస్తాన్‌వలి, రవి, బలజి సంఘం అధ్యక్షుడుగూటూరు ప్రసాద్, అంకాలమ్మగుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, మాజీ కౌన్సిలరు నూరుల్లా, కోళ్ల భాస్కర్, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు సోపాల వీరా, రాజేష్‌నాయుడు, సంపత్, జయ, హరి, విష్ణు, ప్రశాం త్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కువైట్‌లో మిధున్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : రాజంపేట పార్ల మెంట్ సభ్యులు లోక్‌సభ ప్యాన ల్ స్పీకర్ పి వి మిధున్ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్సిపీ కువైట్ కమీటీ ఆద్వర్యంలో కువైట్ లోని షాబ్ పార్కు ప్రాంతంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల లో వైఎస్ఆర్సిపి కువైట్ కమిటీ నాయకులు నాయని మహేశ్వర రెడ్డి, ముమ్మిడి వెంకట సుబ్బారెడ్డి, మన్నూరు చంద్ర శేఖర రెడ్డి, రెడ్డి సంఘం మాజి అధ్యక్షులు వి పి రామచంద్ర రెడ్డి, మర్రికల్యాణ్, అబ్దుల్ గఫార్, పుల పుత్తురు సురేష్ రెడ్డి, జగన్ సైన్యం షేక్ బాషా, లక్ష్మి ప్రసాద్, పెరుగు సుదాకర్, ఆకుల ప్రభాకర్ రెడ్డి, సుదాకర్ సుబ్బు, హరి ప్రసాద్, షా హుస్సేన్, అన్నాజీ , సుబ్బా రావు, వాసుదేవ రెడ్డి, సురేష్ రెడ్డి, శివ శంకర రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, నరసా రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి మనోహర్ రెడ్డి, రెడ్డయ్య రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామ్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలను తనిఖీ చేసిన వైవియు వీసీ

విశాలాంధ్ర -కడప వై.వి.యూ : యోగి వేమన విశ్వవిద్యాల యంలో మంగళవారం మొదలై న డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇన్స్టెంట్ పరీక్షలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ తనిఖీ చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగ ణంలోని ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయానికి వచ్చారు. పరీక్షల తీరును ప్రత్యక్షంగా పరిశీలిం చారు. నిర్వహణకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వై వి యు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి ఉప కులపతి దృష్టికి తెచ్చారు. విద్యార్థుల హాల్ టికెట్లను వైస్ ఛాన్సలర్ పరిశీలించారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అదేశాలిచ్చారు. ఈ సందర్భంగా సీఈ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 900 మంది విద్యార్థులు హాజరయ్యారని, 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆహా క్యాం టీన్‌ను మెప్మా పీడీ సురేష్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సంద ర్భంగా మెప్మా పీడీ మాట్లాడు తూ ఆహా క్యాంటీన్‌లో ఉద యం టిఫిన్‌లో ఇడ్లి, ఉప్మా, దోశ, పొంగలి ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఈఈ కెజియాజాస్మీన్, సీఓలు పాల్గొన్నారు.

బంగారు నగల చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - కడప : కడప టూ టౌన్ పరి ధిలో బంగారు ఆభరణాల దుకాణంలో భారీ చోరీ కేసు ను పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు దొంగల అరెస్టు చేసి రూ.40 లక్షల 70 వేల విలువైన 808 గ్రాముల బంగారం, స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు ముద్దాయిల కోసం ఎస్పీ ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు చేశారు. స్వాధీనం చేసుకున్న వాటిలో ఐదు పాత బంగారు కడ్డీలు, 34 బంగారు ఉంగరాలు, బంగారు గొలుసు ఉన్నాయి. బంగారు దుకాణాల అసోసియేషన్ వారికి గతంలో సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అవగాహన కల్పించామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ప్రస్తుత చోరీ కేసు చేధనలో సి.సి కెమెరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగలను అరెస్టు చేసి భారీగా బంగారాన్ని రికవరీ చేసిన కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో కడప టూ టౌన్ సి.ఐ సయ్యద్ హాషం, కడప టూ టౌన్ ఎస్.ఐ లు యు.వై జయరాములు, ఎం.ఎన్ సంజీవ రాయుడు, ఏ.ఎస్.ఐ పి.భాస్కర్, హెడ్ కానిస్టేబుళ్లు సుధాకర్, రాము, కానిస్టేబుళ్లు రమేష్, తులసీరామ్, టిప్పు సుల్తాన్ లను జిల్లా ఎస్పీ అభినందించి నగదు రివార్డులు అందచేశారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సుభాన్ బాష

విశాలాలంధ్ర - కడప కార్పొరేషన్ : కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఐపీఎస్ ను డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయములో మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి ఘనంగా సత్కరించిన హాకీ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ సుభాన్ భాష, అనంతరం ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో క్రీడాల అభివృద్ధికి సహకరించండి అలాగే నగరంలో యువత గంజాయి మత్తు, క్రికెట్ పంద్యాలకు బానిసలు అయ్యారు అలవాట్లతో బానిస లుగా మారినారు అలాగే చిల్లర ముకలు ఎక్కువయ్యారు కాబట్టి వీటి పై శ్రద్ధ చూపించాలని ఎస్పీకి తెలియ జేయడమైనదన్నారు. అలాగే జిల్లాలో శాంతిభద్రతలు పై కూడా దృష్టి పెట్టాలని కోరడమైంద న్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో జిమ్ షాహేబ్, రఘునాథరెడ్డి లు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఏపీ ఎన్‌జిఓ అసోసియేషన్: కడప జిల్లా నూతన బాధ్యతలు స్వీకరించిన సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీ స్ సిద్ధార్థ కౌసిల్ ని ఈరోజు ఏపీ యన్‌జిఓ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభి నందనలు తెలియజేశారు. యస్‌పి మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి మా అవసరం ఉన్నా అన్ని విధాలా అండగా ఉంటాన న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసులు, నిత్య పూజయ్య సిటీ నాయకులు చిన్నయ్య, సైలేశ్వరరెడ్డి, పద్మనాభం, రాయచోటి యన్‌జివో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వ ర్ రెడ్డి, దేవేంద్ర, శివారెడ్డి, బద్వేల్ కార్యదర్శి నరసింహరెడ్డి, కాటమయ్య, పాల్గొన్నారు.

కాలుష్యపు కోరల్లో కలమల్ల వాసులు

అరికట్టాలని ఆర్‌టిపిపి సీఈకి వినతి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్‌టీపిపి) నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా కలమల్ల గ్రామవాసులు రోగాలబారిన పడుతున్నారని గ్రామానికి చెందిన రాంప్రసాద్, కుమార్ రాజా, శివకుమార్, మునిరాజు, మంగళవారం పరిశ్రమ చీఫ్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. పరిశ్రమ చిమ్నీ ద్వారా వెలువడుతున్న ధూళి గ్రామంపై వెదజల్లబడు తోందని, దీంతో శ్వాసకోశ, చర్మసంబంధిత వ్యాధులతో పాటు కంటి, గుండె జబ్బులకు గురవుతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ట్యాంకర్ల గేటు ఎదురుగా టిప్పర్లు నిలుపుతున్న కారణంగా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందని, బూడిద నీళ్లు గ్రామ వంకలో కలిసి పంటపొలాల్లో చేరుతోందని నూరు టన్నులు పైగా బూడిద పేరుకుపోయి ఉందని పేర్కొన్నారు. ఫ్లైయాష్ (బూడిద) టిప్పర్ల ద్వారా రవాణా సమయంలో అది రోడ్లపై వెదజల్లబడుతోందని ఆ వినతి ప్రతంలో పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: వినాయక చవితి వేడకల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ రాజు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత పెద్దలతో మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం రోజున ఊరేగింపు సమయంలో కులమత విబేధాలకు తావివ్వ కుండా అందరూ సమష్టి కృషితో విజయవంతంగా జరుపుకోవా లన్నారు. పులివెందుల ప్రాంతంలో హిందూ ముస్లింల ఐకమత్యం మరువలేనిదని, ఈ బంధం ఇలాగే కొనసాగించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఏవైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు స్వామి, రామచంద్రలు పాల్గొన్నారు.

దేశంలో సబ్‌కా వినాశ్- రాష్ట్రంలో మాఫియా రాజ్యం

విశాలాంధ్ర-వేంపల్లె: మోదీ పాలనలో దేశంలో సబ్‌కా వినాశ్, జగన్ అసమర్థ విధానాలతో రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతోందని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లెలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోదీ పాలనతో దేశం అప్పులమయమైదని, 9ఏళ్ల పాలనతో కేంద్రం 109లక్షల కోట్లు రూపాయల అదనపు అప్పు చేసిందన్నారు. నైకాశ్రయాలు, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు ప్రభుత్వ రంగసంస్థలను మోదీ ప్రభుత్వం తెగనమ్మేస్తోందన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగానే ఉన్నాయన్నారు. వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారో మోదీనే సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. మణిపూర్ మండు తోందని, డబులింజన్ ట్రబులింజన్‌గా మారిం దన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మోదీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ప్రత్యేకహోదాకు పంగనామాలు, విభజన అంశాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. ఇక వైసీపీ పాలనలో రాష్ట్రం రుణాంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. కక్షపూరిత రాజకీయాలు పరా కాష్టకు చేరాయన్నారు. ఇందుకు చంద్రబాబు అక్రమ అరెస్టు పర్వం ఓ ఉదాహరణ అన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, ఎర్రచం దనం, ఎర్ర మట్టి, సబ్సిడీ బియ్యం మాఫియాలు రాజ్యమేలు తున్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఆంధ్రప్రదేశ్ కాస్త మద్యాంధ్రప్రదేశ్, జూదాంధ్ర ప్రదేశ్, గంజాయాంధ్ర ప్రదేశ్, డ్రగ్గాంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. జగన్ పాలనతో నిరుద్యోగుల, మహిళలు, సర్పంచులు, ఎంపీటీసీలు అసంతృప్తితో రగిలిపోతున్నారని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిన చారిత్రత ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే అరుసూత్రాల అమలు కార్యక్రమం ప్రారంభమవుతుందని, అనంతరం రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, సుబ్రమణ్యం, ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ఓటర్ జాబితా రీవెరిఫికేషన్ పక్కాగా చేస్తున్నాం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రత్యేక ఓటర్ జాబితా 2024 సంక్షిప్త సవరణకు సంబంధించి డబుల్, బదిలీ, చనిపోయిన ఓట్లను, ప్రతి ఇంటా పరిశీలనను క్షుణ్ణంగా అధ్యయనం చేయా లని జిల్లా కలెక్టర్ గిరీష్ పి.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి "ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024" కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఏస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణలు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... 2022 జనవరి 6వ తేదీ నాటి ఓటరు జాబితాలో తొలగింపులకు సంబం ధించి 21,725 డెత్ ఓటర్లలో 21,395 క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించడం జరిగిందన్నారు., అలాగే నాఖిలీలకు సంబంధించి 34,800 రాగా 34,272 పరిశీలన పూర్తి చేశామని, 7286 బదిలీ ఓట్లలో 7119 ఓట్ల పరిశీలన పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుం దని వివరించారు. అలాగే పొలిటికల్ పార్టీల నుంచి అందిన డెత్, పర్మినెంట్లీ షిఫ్టెడ్, మల్టిపుల్ ఎంట్రీస్ ఫేక్ మరియు డోర్ నెంబర్ నాట్ అవైలబుల్ కేసులను కూడా పరిశీలన చేసి రాజకీయ పార్టీలకు తెలియజేయడం జరుగుతోందని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాలలో మరియు జిల్లా స్థాయిలో పొలిటికల్ పార్టీలతో సమావేశాలు నిర్వహించామన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా తొలగించిన డబుల్ ఓట్లను మరొకసారి తనిఖీ చేయాలని, మూడు ఫార్మట్‌లలో ఎలా తొలగించారో ఒకవేళ అసలైన ఓట్లు తొలగించి ఉంటే, ఎక్కడ తప్పు జరిగిందో తనిఖీ చేయాలని నియోజకవర్గ ఈఆర్వోలు, తహసీల్దార్లను మరోమారు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాయచోటి, మదనపల్లె ఆర్డీవోలు రంగస్వామి, మురళి, అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర -రామసముద్రం: బుధవారం రామసముద్రం మండలంలో ఎమ్మెల్యే నవాజ్ భాష పర్యటన ఉన్నట్లు ఎంపీడీవో నారాయణస్వామి తెలిపారు. మండలంలోని మాలేనత్తం గ్రామంలో రైతులకు సబ్సిడీపై ఉలవలు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి వైస్ ఎంపీ వెంకటరమణారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఏవో మోహన్ అన్నమయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి కన్వీనర్ భాస్కర్ గౌడ్ఎంపీటీసీ విశ్వనాథ సుబ్బారెడ్డినందకుమార్ రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

విశాలాంధ్ర -రామసముద్రం: అనారోగ్యంతో మండలంలోని కురిజల ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో నారాయణస్వామి ఏపీఓ గౌరీ శంకర్ సహచర ఫీల్డ్ అసిస్టెంట్లు విశ్వనాథ్ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దహన సంస్కారాల కోసం 20వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించినట్లు చెప్పారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

విశాలాంధ్ర - రామాపురం : మండల పరిషత్ సభ భవనంలో బుధవారం ఉదయం 11:30కి జగన్ అన్న ఆరోగ్య సురక్ష పథకం పై అవగాహన సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో హైదర్ వల్లి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు మండల శాఖ అధికారులు గ్రామస్థాయి సచివాలయ స్పెషల్ అధికారులు విద్య. ఆరోగ్య. ఐసిడిఎస్ సిబ్బంది అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

వీరభద్రాలయంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతిరోజు నిత్యాన్నదానం జరుగుతున్నది. భక్తులందరు అన్న ప్రసాదం స్వీకరించు వలెను అని ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి తెలిపారు. స్థానిక భక్తాదులతో పాటు కర్నాటక భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని వారు కోరారు.

ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు తొలగిం పులు, బోగస్ ఓట్లు తొలగించిన తర్వాత ఓటర్ల జాబితాను ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్ఓ) కె.బాస్కర్, తాహశీల్దారు బి రామమోహన్ పరిశీలించారు. ఎన్నికల కమీషనర్ ఆదేశించిన నేపథ్యంలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా సవరించారు. నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితాపై బూతుల వారీగా పరిశీలించారు. బూతుల వారీగా ఓటర్ల జాబి తా పబ్లిష్ చేయడానికి యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టారు.పార్టీల నుంచి వస్తున్న ఆరోపణల నేప థ్యంలో వాటిని పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు.

ముగిసిన క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర -సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లిలో మంగళవారం ఉదయం మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారి 2 రవీంద్ర నాయక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జయన్న గారు ప్రారంభించారు.ఈ పోటీలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో కబడ్డీ, వాలీబాల్,ఖోఖో, త్రోబాల్,షటిల్, టెన్నికాయిట్, బాల్ బ్యాట్మెంటన్ మరియు అథ్లెటిక్స్ నందు మండల టీం ను ఎంపిక చేయడం జరిగింది,ఇందులో బాలురు మరియు బాలికలకు ప్రత్యేకంగా టీమ్ ను ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుండుపల్లి హైస్కూల్ పీడీలు రవీంద్రనాథ్ రాజు,రాధారాణి మండలంలోని అన్ని పాఠశాలల పీడీలు మరియు సుండుపల్లి హైస్కూల్లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది

నష్టపోయిన రైతులను ఆదుకోండి

సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు.

విశాలాంధ్ర - గాలివీడు : తీవ్ర వర్షాభావంతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డితో కలసి మండలంలోని గొట్టివీడు గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సరైన సమయంలో వర్షాలు కురవక పోవడంతో ఈసారి ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలన్నీ ఎండిపోయాయని తెలిపారు.కనీసం పశువుల మేతకు కూడా పనికి రాకుండా పోయిందన్నారు.పెట్టుబడులు కూడా చేతికిరాని దయనీయ స్థితిలో రైతులున్నారని తెలిపారు. వేరుశనగ, టమోటా, బొప్పాయి, అరటి తోటల రైతుల పరిస్థితీ ఇలాగే ఉందన్నారు.అన్నమయ్య జిల్లాలో కోడూరు, రాజంపేట, తంబల్లపల్లి, మదనపల్లి, రాయచోటితో పాటు దాదాపు 30 మండలాల్లో ఆహారపు పంటలు, పండ్లతోటల రైతులు వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే మండల, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్టా న్ని అంచనా వేసి నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. అంతేగాక 90 శాతం సబ్సిడీలో విత్తనాలు, ఎరువులు,మందులు అందజేయాలన్నారు. నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. సంక్షేమ పథకాలతో గొప్పలు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికొదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో రైతు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సీపీఐ ఏరియా కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనువాసులు,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి సిపిఐ

విశాలాంధ్ర - రామాపురం: మండలంలోని హాసనాపురం గ్రామ పరిధిలోని యార్రంగి వాడ్లపల్లి హరిజనవాడ లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో దళిత మహిళలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు. నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దాదాపు 5 సంవత్సరాల కాలంగా 50 కుటుంబాల దళితులు త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే స్థానిక నాయకులు గానీ సొంత మండలానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గడపగడపకు తిరుగుతున్న కనీసం దళితులు పడుతున్న ఈ తాగునీటి కష్టాలపై స్పందించడంలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వం ద్వారా దళితులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రచార అరబాటలే తప్ప దళితులకు దళితవాడలకు చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక దళితవాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఈ దళితవాడలలో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర. రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి. డి హెచ్ పి ఎస్ నాయకులు సుధాకర్ రమణా తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా యస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద వున్న జెడ్పీహెచ్ స్కూల్ క్రీడా మైదానంలో మంగళవారం మండల వ్యాప్త యస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ఎంఈఓ బాలాజీ నాయక్ ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ సంబంధించి అండర్ 11,14,17 క్రీడా అంశాలలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, త్రో బాల్, టెన్నికాయిట్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ మాట్లాడు తూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించే విధంగా అడుగులు వేయాల న్నారు. ఉపాధ్యాయ సిబ్బంది కూడా క్రీడల పట్ల ఆసక్తిని కలిగించింది వాటి వలన చేకూరే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా తగు ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రెడ్డి, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీనివాసరాజు, క్రీడా కోఆర్డినేటర్లు, జగదీశ్వరయ్య, నరసరాజు, గోపాల్, వ్యాయామ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారి

విశాలాంధ్ర-పీలేరు: రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి తనిఖీ చేయడం జరిగిందని రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కార్తీక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి (డిఐఓ) ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రాధనుష్ కార్యక్రమంను రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దొడ్డిపల్లి సచివాలయం మరియు నాలెవాండ్లపల్లి గ్రామం (బాలయంవారిపల్లి సచివాలయం)లో సెషన్ లను అక్స్మికంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రెగ్యులర్ ఇమ్యూనిజషన్ కార్యక్రమంలో కవర్ కానీ 5 సంవత్సరాల లోపు పిల్లలు, మరియు గర్భిణీల కు అన్ని రకాలు టీకాలు ఇవ్వడం జరుగుతుందని ,ప్రతి బిడ్డ కు వాక్సిన్ తో నివారించగల వ్యాధులు నుండి 100 %రక్షణ కల్పించలని, ముఖ్యంగా హై రిస్క్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు, జరిగే టీకాలు కార్యక్రమం రికార్డ్స్ ను తనిఖీ చేసి సంతృప్తి ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లొ సిహెచ్ ఓ జయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, గంగులమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనాథల జీవితాల్లో వెలుగు నింపుతున్న గంగరాజు పుష్పలత

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సర్వేంద్రియ నామ్ నయనం ప్రధానం అనే సూక్తిని ఆదర్శంగా తీసుకొని ఆనాథల జీవితాల్లో శ్రీసాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్ర మ నిర్వాహకురాలు గంగరాజు పుష్పలత వెలుగు నింపుతున్నది. సుమారు వారం రోజులుగా కోడూరు టౌన్ లోని ప్రభుత్వ వైద్యశాల వద్ద ఓ ఆనాథ వృద్ధుడు లెయ్యలేక,కూర్చోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అ దారిలో పోయేవారు,వచ్చేవారు అయ్యోపాపం అనే వాళ్లేగాని అతని గురించి ఎవరు పట్టించుకోలేదని మంగళవారం ఆసుపత్రి వారు పుష్పలత కు సమాచారం అందించారు.వెంటనే ఆమె ఆనాదుడి వద్దకు వచ్చి భాధను వెలిబుచ్చి పెరిగిపోయిన గడ్డం, తలవెంట్రుకలను మంగళషాపు ఆయనను పిలిపించి వెంట్రుకలను కట్ చేయించి విపిఆర్ ఖండ్రిక గ్రామపంచాయతీ పరిధిలోని బందాలగట్టు వద్ద ఉన్న శ్రీసాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్రమానికి తీసుకెళ్లి స్నానం చేయించారు.కొడుకులు, కుమార్తెలు ఉండి కూడా ఆనాథలగా మారుతున్న వారికి పుష్పలత దిక్కు అయింది.ఆనాథలను అక్కున చేర్చుకుని వారికి మళ్లీ పాత జీవితాన్ని ఇవ్వడానికి ఆమె కంకణం కట్టుకుని మానవత్వం చాటుకుంది.పుట్టుకతోనే ఎవరూ అనాథలు కాదని పరిస్థితుల ప్రభావం వలన ఆనాథలు అవుతున్నారని,అలాంటి వారికి చేయూతను అందించడమే మన భాధ్యత అన్నారు.ఆనాథలను, అభాగ్యులను చిరునవ్వుతో పలకరించి చేయూత నివ్వాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆడశిశువును కాపాడుదాం. సృష్టిని రక్షిద్దాం

విశాలాంధ్ర- రాయచోటి: జాయింట్ డైరెక్టర్ పి.సి.పి.ఎన్. డి.టి చట్టం స్టేట్ అప్రోప్రియేట్ అథారిటీ, విజయవాడ వారి ఆదే శాలు మేరకు రాయ చోటిలోని కస్తూరిభా గురుకుల స్కూల్ నందు డిప్యూటీ డెమో (జిల్లా ఉప మాస్ మీడియా అధికారి) (అన్నమయ్య, రాయచోటి)దేవశిరోమని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి.సి.పి.ఎన్.డి.టి) గురించి అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నేటి బాలికే రేపటి అమ్మ అలాంటి అమ్మ ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, సమాజం లొ ఆడ పిల్లలు నిష్పతి తగ్గిపోతే కలిగే అనర్థాలు, గురించి, చట్టం అతిక్రమిస్తే ఉండే శిక్ష మరియు జరిమానా గురించి వివరించారు." భేటీ బచావో - భేటీ పడవో " గురించి సరిఅయినా వివాహ వయసు గురించి, బాల్య వివాహం వల్ల కలిగే అనార్థాలు గురించి విద్యార్తినులకు అవగాహనా కల్పించడం జరిగింది, ఈ అంశాలు గురించి సమాజంకు కూడ అవగాహనా కల్పించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలొ హెల్త్ ఎడ్యుకేటర్స్ బలరాం రాజు, ఉషారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ములకల చెరువు మండలం వేపూరికోట పంచాయతీ వెంగన్నగారిపల్లెకు చెందిన హరి భార్య వరలక్ష్మి (30) మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంలో పొలం వద్దకు వెళ్తుండగా మార్గమధ్యంలో కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్పోస్టు సిబ్బంది సమాచారాన్ని ములకలచెరువు పోలీసులకు తెలియజేశారు. నిమ్మనపల్లె మండలం బండ్లపాయి గ్రామానికి చెందిన అంజప్ప (15) వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తాడు ఇతను మంగళవారం ఉదయం మదనపల్లెకు ద్విచక్రవాహనంపై వస్తుండగా మార్గమధ్యంలోని పిట్టావాండ్లపల్లె వద్ద ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఆవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని నిమ్మనపల్లె పోలీసులకు తెలియజేశారు.

రైతులకు 80% సబ్సిడీతో ఉలవల పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రమైన సుండుపల్లి 3 రైతు భరోసా కేంద్రంలో రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ యార్రపు రెడ్డి అజంతరాణి, మండల వ్యవసాయ అధికారి ప్రజా ప్రతినిధుల సమక్షంలో 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రధాన పంట అయిన వేరుశనగ సాగు తగ్గడంతో, ప్రత్యామ్నాయంగా ఉలవలు సాగు పెంచాలని మండల అగ్రి అడ్వైజరీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి రైతు సోదరులకు తెలియపరచడం జరిగినది. అలాగే 80 శాతం సబ్సిడీతో ఉలవ విత్తనాలు రైతు సోదరులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అలాగే సుండుపల్లి మండలానికి 242 క్వింటాళ్లు ఉలవ విత్తనాలు మంజూరయ్యాయి. వీటిని అన్నింటినీ కూడా రైతు భరోసా కేంద్రాలలో నిల్వ ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గారు తెలియపరచడం జరిగినది. 10 కిలోల ఉలవ ప్యాకెట్ 216/- రూపాయలు మాత్రమే రైతు చెల్లించాల్సిందిగా తెలియపరచడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ వై. అజంతరాణి ప్రజా ప్రతినిధులైన మండల ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, మండల అగ్రి అడ్వైజరీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి గారు, వై.బాలచంద్రారెడ్డి మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ వై. అజంతరాణి,రహీం భాష, నరసింహారెడ్డి,పెద్ద రెడ్డన్న, డి వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని విజయ వంతం చేయాలని స్థానిక ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మం గళ వారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన సచివాలయాల సిబ్బంది ఏఎన్ఎంలు, వాలంటీర్లు,సమీక్ష సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తహసీ ల్దార్ ధనంజయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటి వెలుగు పథకం కింద చిన్నపిల్లలకు లేదా వృద్ధులకు కంటి పరీక్షలు చికిత్సలు చేయించుకున్నారా లేదా అందులో నవజాత శిశువులు ఉన్నారా నవజాత శిశువులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా మూడు ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలకు అలాగే ఆరవ నెల 36వ నెల వయసు గల పిల్లలకు ఉన్నారా లేదా అని ఆరా తీసి వారి వద్ద పౌష్టికాహారం లోపంతో కలిగి ఉన్నారా లేదా అనే విషయాన్ని వాలంటీర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొని విజయవంతం చేయుటకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే జ్వరాలపట్ల వ్యక్తిగత స్క్రీనింగ్ కోసం అన్ని రకాల చికిత్సలు చేయుటకు దీర్ఘకాలిక వ్యాధులు కలిగి ఉన్నాయా లేదా అనే వాటిపై క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు సన్నతంగా ఉండాలని ఆయన పిలుపుచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో హైజిన్ అండ్ సెల్ఫ్ కేర్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లె హెల్త్ భాగంకు చెందిన ఉష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆశ నీరజ గైనకాలజిస్ట్ ఈ ప్రోగ్రాం లో పాల్గొని పిల్లలకు ఉపాధ్యాయులకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్త లు మరియు ఆడపిల్లలు ప్రత్యేక సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి ఎలా ఉండాలని సూచనలు ఇచ్చారు. .ఈ కార్యక్రమంలో చాలా డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ బాబు, మరియు హెచ్వోడీస్ అధ్యాపక బృందం కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

జెడ్ హెచ్‌డిసి భూములు పంపిణీకి సిద్ధం చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గం ఓబులవారిపల్లి మండ లంలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న జడ్.హెచ్. డి.సి భూములు అర్హులైన వారికి పంపిణీ చేయడానికి సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971లో, 2005లో రెండు విడతలగా ప్రభుత్వం ఇచ్చిన భూములను అవకతవకలకు తావులేకుండా లబ్ధిదారులను గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని ఆదేశించారు.ఆన్లైన్ నమోదు ప్రక్రియను కూడా ఆలస్యం చేయకుండా చూడాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, వైస్ ఎంపిపి గౌరీ శంకర్ రాజు, తాసిల్దార్ పుల్లారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ పీరుమున్ని, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆర్టీసీ హౌసింగ్ సొసైటీ కేసు పరిష్కారం

విశాలాంధ్ర-పీలేరు: ఆర్టీసీ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ కేసు ఎనిమిది ఏళ్ల అనంతరం జరిగిన లోకదాలతో పరిష్కా రమైంది. ఈ సందర్భంగా పీలేరు పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సూచనల మేరకు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో ఇరుపక్షాల వారికి రాజీమార్గం ద్వారా పీలేరు ఆర్టీసీ డిపో ఉద్యోగులకు హౌసింగ్ సొసైటీ కేసును సునాయాసంగా విజయవంతం చేశారు.సొసైటీ ఆధ్వర్యంలో ఇళ్ల ప్లాట్లు తీసుకునేందుకు 480 మంది ఉద్యోగులు, చందాలతో 15.75 ఎకరాల కొనుగోలు చేశారు. ఈ భూముల్లో అవకతవకాలు జరిగాయని సంస్థలో పనిచేస్తున్న కొందరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అప్పట్లో ఈ కేసులో ఏళ్లుగా కోర్టుల చుట్టూ ఉద్యోగులు తిరిగారు. ఆ కేసును యువ ఎంపి మిథున్ రెడ్డి దృష్టిలో తీసుకుని వెళ్లగా ఆయన ఈ కేసును లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాలను కూర్చోపెట్టి పరిష్కరించాలని కోరారు. ఆయన సూచనల మేరకు కేసు పరిష్కారం అయింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయి.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : సీఐ



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ సర్కిల్ పరిధిలో వినాయక పండుగను పురస్కరించుకుని గట్టి చర్యలు తీసుకోవాలి, ప్రతి విగ్రహానికి పోలీసుల అనుమతి తీసుకోవాలని సిఐ టి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎంపిడిఓ కార్యాలయంపైన సమావేశహాలులో జరిగిన శాంతి సంఘం సభ్యులు, మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయదలిస్తే గ్రామపంచాయతీ అనుమతి, ప్రయివేట్ స్థలం అయితే యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.అనుమతి పత్రాన్ని పోలీసు వారికి పర్మిషన్ లెటర్ తో పాటు జత చేయాలన్నారు. వినాయక మండపాలు రోడ్డుకు అడ్డంగా, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ కోసం అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.మైక్ ఏర్పాటు చేయదలచిన వారు రాజంపేట డిఎస్పి అనుమతి ఉండాలన్నారు.వినాయక మండపాల వద్ద రెచ్చగొట్టే మాటలు,పాటలు ఉపయోగించరాదన్నారు.రాత్రి 9 గంటల తర్వాత మైక్ శబ్దం రాకూడదన్నారు.మసీదులలో ప్రార్థనలు జరిగే సమయంలో మైక్ శబ్దం రాకూడదన్నారు. నిమజ్జనం తేదీ,రూట్ మ్యాప్ వివరాలు పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలన్నారు. నిమజ్జనానికి వినియోగించే వాహనానికి పర్మిట్, ఫిట్నెస్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ తదితర సర్టిఫికెట్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. నిమజ్జనం రోజు వాహనం వెంట చిన్నపిల్లలు ఉండరాదన్నారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతి యుతంగా జరుపుకోవడానికి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్న పోలీసుల పని తీరు పట్ల ప్రశంసించారు.వినాయక మండపాల నిర్వహణ కమిటి వారు పోలీసులకు సహకరించాలని కోరారు.సబ్ ఇన్స్పెక్టర్లు మోహన్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, విద్యుత్ శాఖ జెఇ రామకృష్ణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు, జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ సలాం, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ఎంపిటిసి రౌఫ్, ముజీబ్, మస్తాన్, కరీముల్లా, అహమ్మద్ ఆజాద్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.